# "పురుషుల...దౌర్జన్యాలు"

రచయిత: ఆయపిళ్ల రామారావు.

"ఏమండోయి ఇవ్వాళ పొరుగింటి సత్యవతిని వాళ్లాయన సినీమాకి తీసికెడతాడ్ట. మనంకూడా వెడదామండీ."

"....................."

"ఏమీ?"

"....................."

"ఏమండీ? ఒక్కసారి మాట్లాడకూడదా? ఇదిగో కిళ్లీ అక్కర్లేదేవింటి. ఎప్పుడూ యేదో ఓ రాతేనా. పగలల్లా ఆఫీసులోనూ రాత్రి యింటి దగ్గరా. ఒక మంచా చెడ్డా. ఎందుకొచ్చినరాతలు.

"(కిళ్లీ అందుకుంటూ) అబ్బబ్బ........"

"అబ్బ. ఏం విసుగండీ నేను మాట్లాడితే. వాళ్ళ సోమేశ్వర్రావుగారితో ఘుంటలకొద్దీ మాట్లాడినా విసుగురాదు. అన్నం చల్లారిపోతోందని యెన్నిసార్లు కబురంపినా హుక్కుమానరు. వాడి పెళ్లాం అల్లాంటిదీ, వీడిపెళ్లాం ఇల్లాంటిదీ అని, వున్నవి కొన్ని, లేనివి కొన్ని కలిపించటం, అర్థంలేని సంభాషణలు. వాటికి తల తోకవుండదట. అదేమో నాకేం తెల్సు. వాళ్ల సత్యవతి గోడచాట్నుంచి విందిగనక నాతో చెప్పింది. ఏదో రాచకార్యం మీద ఆయనతో మాట్లాడటానికెడుతూన్నారనుకునేదాన్ని నేను. "ఒక్కసారి నేను సత్యవతిదగ్గర కెళ్లి వచ్చేసరికి ఎక్కడికెళ్లేవని తరిచితరిచి అడుగుతారు."

"ఇస్. ఒక్కగడియ రానుకుందావంటే"

"ఆఁ. రాసేర్లెండి. మాగొప్పరాతలు. మీరు రాసే కథలూ వ్యాసాలూ ఎన్నడేనా మీ అనుభవంలోవున్నాయీ. వ్యాసాలకేం. మీరు B. A., వరకూ చదువుకున్నారు గనక కాగితంమీద రాయగలుస్తారు. నేనంతపాటి చదువుకోలేదు గనక వ్రాయలేను. మీకున్న ఉద్దేశాలు మాకూవుంటాయి. ఉద్దేశాలు ఎన్నుంటే యెందుకు. వాటిని ఆచరణలోకి పెట్టాలిగాని. అల్లా ఆచరణలోకి పెట్టి తనే ఆదర్శంగానిల్చి లోకాన్ని వాటిలోవుండే మంచి చెడ్డల్ని బోధపడేట్టు చెయ్యాలి. మీరు వ్రాసిన స్త్రీవిద్య, స్త్రీ స్వాతంత్ర్యం, గృహపరిశ్రమలు, గ్రామపునర్నిర్మాణం యిత్యాది వ్యాసాన్నిగూర్చి ఎవరికీ తెలీవనా! మీరు కష్టపడి కొన్ని పేజీలే రాయగలరు కాని నన్ను చెప్పమంటే వాట్ని గురించి మీరు ఎంతసేపు వినటానికి ఓపికవుంటే అంతసేపు చెప్తాను ఎందుకు? మీరు వ్రాసినంతమాత్రాన్ని నేను చెప్పినంతమాత్రాన్ని యేమేనా లాభంవుందా. మీరు వ్రాసే కథలా! మాగొప్పకథలు. సాధారణంగా ప్రతీయింటా జరిగేవేగా. పోనీండి. 'జరుగుతూన్నవి కాకపోతే జరగడాని కవకాశాల్లేనివి రాయాలా' అంటారేమో. అదికాదు నావుద్దేశం. ఏదేనా ఒక కథ రాయాల్నున్నప్పుడు-ఏదో ఒక సంఘదురాచారాన్ని ఖండించటానికో, ఒక దుర్మార్గుడ్ని మంచిమార్గాల్లోకి పెట్టటానికో, లేక అతుల కొద్ది ధనం యింట్లో మూలుగుతోన్నా దమ్మిడీయేనా లేనట్టు నటిస్తోన్న లుబ్ధాగ్రేశ్వర చక్రవర్తుల్ని వాళ్లకున్నదాన్ని సద్వినియోగం చెయ్యటానికి వాళ్ళ మనస్సుల్ని మార్చటానికో. తల్లిదండ్రులు కష్టపడి సంపాదించినదాన్ని దుర్వినియోగం చేస్తూన్న యువకుల హృదయాల్ని, తినటానికి తిండిలేక, కట్టటానికి గుడ్డలేక ఆహుతిఅవుతోన్న కోటి భారతీయులకి సహాయం చెయ్యటానికి మళ్లేట్టు చెయ్యటానికో, రాత్రింబగళ్లు కష్టపడి నాకడుపుకి జరగని కార్మికులకష్టాల్ని గట్టెక్కించటానికో-సంఘానికీ దేశానికీ వుపయోగపడేట్టు రాయాలి. స్వల్పవిషయాల్లో నేనా విమర్శనకి తావియ్యకూడదు. అంతేకాని చదువరుల్ని అవకతవక కథలువ్రాసి

తాత్కాలికంగా ప్రణయజలధిలో ముంచేసి తేల్చేయటానికొక్కడు. ఇక, మీ విమర్శనలా 'అవునంటే కాదు, కాదంటే అవును' అన్న మచ్చు. ఆధారాల్లేని విమర్శనలు. పద్యాలల్లటం చాతకాకపోయినా మహానుభావులయిన పూర్వకవుల కవిత్వాన్ని విమర్శిస్తారు. పాశ్చాత్యదేశాలంటే కల్లోనేనా అనుభవంలేని మీరు వాళ్ల ఆచారాల్ని తెగపొగిడేసి మన దేశాన్ని చులకనచేస్తారు. పుట్టినదగ్గర్నుంచి సినీమా పరిశ్రమంటే ఎరగనిదే వాటినిగూర్చి తెగవిమర్శిస్తారు. టెంపో బాగులేదు, యిది బాగులేదు, అది బాగులేదు అనిరాయటమేగాని అవియెల్లాగుంటాయో విమర్శకులకి తెలుసా? లోపాలుండవచ్చును. వాటిలో పూర్తిగా అనుభవంవున్నవాళ్లు వాటిని విమర్శించనూ వచ్చు. అసలు వాళ్లు వాటిని సమర్థించనూవచ్చును. అంతేకాని అసలు వాటి అనుభవంలేందే వాటిని గురించి విమర్శించటం చాతకానితనాన్ని నిరూపిస్తుంది. ఏదీ! ఇంతమందియిన్నివిధాలుగా 'ఇల్లాలు' ఫిల్ముని విమర్శిస్తున్నారుకాని ఒకరేనా అసలు కథ కేవలం అసంభవమని విమర్శించారా? చిన్నచిన్న వాటిగురించి అల్లావుండనీయండి, కాని పాపం! అన్నెముపున్నెము ఎరగని లీలను హతమార్చేశాడు. మొదటినుంచీ కొసవరకూ స్వార్థపరత్వంతో యేపని చెయ్యటానికేనా వెనకదియ్యక తన చేత్తోనే పుస్తె ముడికట్టిన యిందిర తనదగ్గరుండగానే పోల్చలేనట్టుగా నటించి "చిట్టెమ్మగారూ" అంటోపిలుస్తో లీలని అగ్నిసాక్షిగ పెళ్ళాడాడు. అందులో ఎద్దైనా లీలతప్పుందా? అల్లాపశుప్రాయంగా సంచరించిన మూర్తిని మొదటినుంచి తుదివరకూ స్వర్గధామంలో విహరింపజేశాడు. ఛీ! పురుషులు యిల్లాంటివాట్లో కూడా పక్షపాతాన్నే చూపించుకుంటున్నారు. ఏయిల్లాలేనా లీలమరణాన్ని సహిస్తుందీ? మొదటినుంచి కొసవరకూ గృహానికి దేవతల్లే సంచరించిన ఇందిరనే ఎందుకు మాయంచెయ్యకూడదు? అల్లా చేసినట్లయితే తనతోటి స్త్రీ ఔన్నత్యానికీ తన భర్తను సేవించటానికీ భారతస్త్రీ తన ప్రాణాన్ని సహితం అర్పించటానికి వెనుదియ్యదనే సాంశం లోకానికి విశదంఅయివుండునే. లీలఅదృష్టంవల్లో దురదృష్టంవల్లో పెద్దయింట్లోపుట్టి B. A. వరకూ చదువుకుని, తెలియకచేసిన చిన్నచిన్న లోపాలికి ఆమెను పశ్చాత్తాపపడేట్టుచేసి ఆమెనే చంపేవేయటమా. చాలాకాలం లీలతో కలిసిమెలసి చదువుకున్న మూర్తికి లీల శీలాన్ని గూర్చి అంతలోనే అనుమానమా? అన్ని శిక్షలూ ఆమెకేనా? ఇందిరనే మాయంచేసి ఆమె స్వరూపాన్నే లీలామూర్తులచేతేగాకుండా లోకం అందరిచేతా పూజింపబడేట్టు చెయ్యరాదూ? ఇల్లాగే వుంటాయి పురుషులు వాళ్ల స్వార్థపరత్వాన్నే చూసుకొని ఆనందించుకుంటూ వ్రాస్తూన్న కథలు. ఎంతసేపూ పురుషులు వాళ్ళ గొప్పతనాలూ వాళ్ళ ఔన్నత్యాని పొగడుకుంటూండటం. స్త్రీలని వాళ్ళ ఆటవస్తువులుగా చేసుకుని వాళ్ళ అవసరం తీరేదాకా 'యింతదానివి అంతదానివి' అని పొగడేస్తారు. ఆకాస్తపనీ అయిపోగానే స్త్రీలని అబలల్ని, ఇంకా కోపంతీరకపోతే చపలచిత్తుల్నీ కులటల్నీ చేసేస్తారు. ఏదో ఒకటిరెండు పత్రికల్లోతప్ప దేల్లో చూసినా కామోద్రేకంతో రాసిన కథలూ, రాసిన వాళ్ళకేనా అర్థంకాని భావగీతాలు, సామాన్యజనులికి అర్థంకాకుండా అల్లిన రచనలూ- అంతేకాని స్త్రీల విషయంలో మనదేశం యెంతపొరపాటుబడుతోందో నిరూపించటానికి ప్రయత్నించేవాళ్ళేరీ? భారతభావి సౌభాగ్యం కేవలం స్త్రీలమీదనే ఆధారపడివుందని దృష్టాంతరాలతో ప్రకటించటానికి ప్రయత్నాలు ఎవరైనా చేస్తున్నారూ? అవతవక (సినిమా) ప్రశ్నలూ, అర్థంలేని జవాబులూ. అంతేగాని అణగిపోతూన్న భారతీయ స్త్రీసౌభాగ్యాన్ని పెంపొందటానికి ప్రయత్నంచేయటంలా. పురిషెడుగంజి త్రాగటానికేనా తెచ్చుకోలేని పురుషుడుగూడా స్త్రీల మీదికే. వాళ్ల సుఖమే వాళ్లకికావాలి. స్త్రీలెల్లాపోతేవాళ్లకేం. ఉదయం ముక్కుతో మూల్గుతూ లేచి కాగబెట్టిన వేడినీళ్లు పోసుకొని అడుగులికి మడుగులొత్తించుకుంటూ అందులో ఢామాత్రం

(తరువాయి 16 పేజీ చూడుడు)